నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

శనివారం 28 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 28, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES




సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలో సెలూన్ యజమాని పయ్యావుల లక్ష్మీనర్సును ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి కేటీఆర్



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పద్మనాయక ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన యువ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన యువత

# కులం, మతం కాదు.. గుణం చూసి ఓటేయండి

## మాకన్నింటికీ రామన్నే ఉన్నాడని చెప్పండి

- ఎన్నికల వేళ ఆగంకావద్దు.. ఆలోచించి ఓటేయండి
- రానున్న 30రోజుల్లో సైనికుల్లా పనిచేయండి
- అభివృద్ధిని సోషల్‌మీడియాలో ప్రచారం చేయండి
- సిరిసిల్లతోనే నాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు
- మీ రుణం తీర్చుకునే బాధ్యత మరోసారి ఇవ్వండి
- సిరిసిల్ల పట్టణ యువ ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్
- పెద్దసంఖ్యలో తరలివచ్చిన యువత

..2లో

'ఎన్నికల వేళ ఆగం కావద్దు. ఆలోచించి ఓటేయాలి. పనిచేసే వాళ్లను ఆశీర్వదించాలి. కులం, మతం కాదు.. రాజకీయాల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎలాంటి వారో మీరే ఆలోచన చేయాలి. గుణం చూసి ఓటేయాలి. అన్నింటికీ మాకు 'రామన్నే' ఉన్నాడని చెప్పండి. రాబోయే 30రోజులు నా కోసం పనిచేయండి. ఐదేళ్లు మీకు సేవ చేస్తా. సిరిసిల్లతోనే నాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. నా రుణం మీరు తీర్చుకోవడం కాదు, మీ రుణం తీర్చుకునే బాధ్యత మరోసారి ఇవ్వండి' అని సిరిసిల్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి, రాష్ట్ర ఐటీ, మున్సిపల్ పరిశ్రమశాఖల మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లలోని పద్మనాయక కల్యాణ మండపంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన యువ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, యువతకు దిశానిర్దేశం చేశారు. ప్రతిపక్షాల అసత్యపు ప్రచారాన్ని సోషల్ మీడియా ద్వారా తిప్పికొట్టాలని, సిరిసిల్ల అభివృద్ధిపై నాటి నేటి ఫొటోలతో సహా ప్రచారం చేయాలని సూచించారు.

**- సిరిసిల్ల/సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 27**

# యువ జోష్

## యువ సారథి కేటీఆర్‌కు జైకొట్టిన యువత

- సిరిసిల్లలో యువ ఆత్మీయ సమ్మేళనం గ్రాండ్ సక్సెస్
- వేలాదిగా తరలివచ్చిన యువతీయువకులు
- ప్రసంగంతో ఉర్రూతలూగించిన రామన్న
- కాంగ్రెస్ తీరుపై వ్యంగ్యాస్త్రాలు

..మధ్యపేజీలో

సిరిసిల్లలో శుక్రవారం నిర్వహించిన యువ ఆత్మీయ సమ్మేళనం గ్రాండ్ సక్సెస్ అయింది. బీఆర్‌ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పట్టణంలోని 39వార్డుల నుంచి యువత వేలాదిగా కదిలింది. మంత్రి కేటీఆర్ తన ప్రసంగంతో ఉర్రూతలూగించగా, ఆద్యంతం జైకొట్టింది. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని, అభివృద్ధి చూపాలని పిలుపునివ్వగా, కాంగ్రెస్, బీజేపీకి బుద్ధి చెబుతామని స్పష్టం చేసింది. తనను మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేయగా, మా మద్దతు మీకేనంటూ కరతాళ ధ్వనులతో జేజేలు పలికింది.



కోనరావుపేట: మల్కపేట రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

# కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రాన్నే ముంచేస్తది

..10లో

- మూడోసారి సీఎం కేసీఆరే
- ఎత్తయిన గుట్టల మధ్యన ప్యాకేజీ-9 నిర్మాణం అద్భుతం
- ₹3కోట్లతో చల్మెడ కుటుంబం రామాలయం నిర్మించడం హర్షణీయం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు
- వేములవాడ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- వేములవాడ పట్టణం, చందుర్తి మండలంలో ఇంటింటా ప్రచారం

..11లో



వేములవాడ పట్టణంలోని 12 వార్డు కోరుట్ల బస్టాండ్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, నాయకులు